GOVERNMENT OF ANDHRA PRADESH
PANCHAYAT RAJ ENGINEERING DEPARTMENT

# Andhra Pradesh Rural Roads Connectivity Project

The Asian Infrastructure Investment Bank assisted



## Environmental & Social Assessment and Preparation of Environmental & Social Management Planning Framework

Executive Summary (Telugu)
July 2018

Prepared by
Samaj Vikas Development Support Organisation
info@samajvikas.org

## ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ రహదారుల అనుసంధాన పథకం;

**1. సామాజిక అంచనా**

ఆర్థిక పెరుగుదలకు మరియు అభివృద్ధికి రవాణా మౌలిక సదుపాయాలూ ఎంతైనా అవసరం. సమాజం యొక్క ఆర్థిక స్తోమత ను అద్దం పట్టేవి ఇట్టి రోడ్డు సదుపాయమే .

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో మొత్తం చదును మరియు చదును చేయబడని రోడ్ల మోతాదు 0. 77 కి మీ . ప్రతి చదరపు కి .మీ . యావత్తు భారత దేశం లో సగటు 1. 43 కి .మీ . ప్రతి చదరపు కి మీ .

మొత్తం రోడ్ల సంఖ్య లో గ్రామీణ రోడ్లు 60% ఉంటాయి . PMGSY పథకం కింద 14,546 కి మీ ల రోడ్లు నిర్మించుటకు ప్రణాళిక రూపొందించబడినది ,అందులో సాధారణ భూ స్థితి గల 500 జనాభా ఉన్న 1309 నివాసాలకు మరియు 250 జనాభా గల గిరిజన మరియు కొండ ప్రాంతాలలో నిర్మించుటకు నిశ్చయించుకున్నారు . కానీ PMGSY-పథకం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ లో అన్ని గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించడం వీలు కాలేదు . మొత్తం 47,745 నివాసాలలో 10,605 నివాసాలు PMGSY-పథకం లో మిగిలి ఉంటాయి .

PMGSY-పథకం కు అదనంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (AP, GoAP) కూడ రోడ్ల అనుసంధాన కార్యాలు చేపట్టుటకు ప్రణాళిక రూపొందించింది , ఇందుకు పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ విభాగము (PRED-) ఇట్టి కార్యాన్ని ఆమలు చేయనున్నది , ఇందులో 4282 నివాసాలకు రోడ్ల అనుసంధానం జరుగనున్నది , ఫలితంగా 26 లక్షల జనాభాకు ప్రయోజకంగా ఉంటోంది. ఇట్టి నిర్మాణ పనులకు ఏషియన్ ఇంఫ్రాస్ట్రుక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (AIIB) వారు నిధులు పంపించనున్నారు .

**1. 1 ప్రాజెక్ట్ యొక్క భాగాలూ** ;

**అ** ) **కొత్త నిర్మాణాలు** ;

మృదువు భూభాగాలలో 3000 కి మీ ల పొడువు గల బిటుమేన్ చదును రోడ్ల నిర్మాణం .

గట్టి భూభాగాలలో 2500 కి మీ ల పొడువు గల సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణం

హైడ్రాలిక్ ఉపకారులు (కల్వర్టులు) మరియు 60 బ్రిడ్జీల నిర్మాణం.

**ఆ** ) **సాంకేతిక సహాయం** ;

ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ (-PMC-) కంపెనీ ఇందులో అవసరమైతే వ్యతికిగత కన్సెల్టెంటు ను కూడా అమలు పరచగలరు . వీటి సహాయం తో ప్రాజెక్ట్ నిర్వహణ , ప్లానింగ్ , సర్వేక్షణ , నిఘా , మరియు బ్యాంకు వారికి మరియు PRED-కు ప్రాజెక్ట్ యొక్క స్థితిగతుల గురించి నివేదిక పంపించుట .

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ రోడ్ల అనుసంధానం గురించి డిజిటల్ చిత్రపఠం తయారు చేయుట మరియు ఇట్టి విషయానికి సంబంధించి (-GIS-) భౌగోళిక సమాచార వ్యవస్థ ద్వారా రోడ్ల నిర్మాణం జరుగు సమయం లో మరియు ఆ తరువాత కూడా సంభవించు స్థితులను తెలియపరుచుటకు ఉపయోగపడుతోంది .

ప్లానింగ్ , శిక్షణ , అధ్యయన పర్యటన , ఒప్పంద చట్టాలు , ఒప్పంద విధానాలు , ఆర్థిక అంచనా , మరియు వాతావరణ ఇంజనీరింగ్ ద్వారా సంస్థ అభివృద్ధి మరియు PRED- భవన సామర్థ్యాన్ని పెంపొందించుట

## 1. 2 ప్రాజెక్ట్ వర్గీకరణ

AIIB's-యొక్క వాతావరణ మరియు సోషల్ పాలిసీ (ESP) మరియు వాతావరణ ,సామజిక ప్రమాణాల (-ESS-) ప్రకారం, B-కేటగిరి గా గుర్తించడం జరిగింది .ఇట్టి ప్రాజెక్ట్ కు ఎదురయ్యే సామజిక మరియు వాతావరణ విపత్తులు తక్కువే.ఒక వేళా సంభవిచ్చిన గాని అవి తాత్కాలికం మరియు తిరిగి సరి చేసుకోదగ్గవే.

## 2. సామజిక అంచనా.

ఇట్టి అంచనా వేసుకోవటానికి ముందుగా సామాజిక మరియు ఆర్థిక సూచికలను గుర్తించి వాటిని ఆధారంగా చేసుకొని రాబోయే సామజిక విపత్తులను అర్థం చేసుకోవటం జరుగుతోంది. ఇట్టి ప్రాజెక్ట్ కు పెట్టుబడి విషయంలో వాతావరణ అనుకూల మరియు చట్టపరమైన పాలిసీ ను రూపొందించడం ఎంతైనా అవసరం. ఇలాంటి సామాజిక అడ్డంకులను అధిరోగించుటకు ఎన్విరాన్మెంటల్ మరియు సోషల్ మేనేజ్మెంట్ ప్లానింగ్ ఫ్రేమ్ వర్క్ (-ESMPF-) ప్రణాళిక ప్రకారం అంచనా వేయడం జరుగుతోంది.

## 2. 1 రాష్టం యొక్క ప్రొఫైల్;

162975 చ కిలోమీటర్ల చదరపు ప్రాంతం, భారత దేశం లోనే 8వ అతి పెద్ద రాష్ట్రం మన ఆంధ్ర ప్రదేశ్. ఇది మొత్తం దేశం లో 4. 96 % చదరపు భాగం. పరిపాలన మేర రాష్ట్రం ను 13 జిల్లాలు, అందులో 670 మండలాలు, 49 రెవిన్యూ డివిజన్లు గా విభజించారు., ఇందులో 12918 గ్రామా పంచాయతీలు, 17363 గ్రామాలూ, మరియు 195 పట్టణాలు ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి. ఇది ఉష్ణమండల ప్రాంతంలో ఉన్నది. ఇది దేశంలోనే రెండవ పొడవైన తీరప్రాంతం గా భావించబడినది.

ఇట్టి పొడవు 974 కి మీ . జనాభా ప్రకారం దేశంలో ఆంధ్ర ప్రదేశ్ 10 వ స్థానం లో ఉన్నది . 2011 జనగణన ప్రకారం దేశ జనాభా లో 4. 10 % , ప్రతి చదరపు కి మీ లో 304 జన సాంద్రత గా ఉన్నది , ఇది 2011 యొక్క అఖిల భారత స్థాయిలో 382 జన సాంద్రత గా ఉన్నది . 2011 లో లింగ నిష్పత్తి 997, ఇది 2011 దేశ లింగ నిష్పత్తి అయిన 943 కు ఎక్కువే. 2011 లో రాష్ట్ర అక్షరాస్యత 67. 35 % గా నమోదైనది , ఇది దేశ అక్షరాస్యత అయిన 72. 98 % కు పోలిస్తే

తక్కువే. ఆడ పిల్ల అక్షరాస్యత 59. 96, 2011 లోని పట్టాన జనాభా కు మరియు మొత్తం జనాభాకు నిష్పత్తి 29. 47 % గా నమోదు చేసుకున్నారు.

మొత్తం 162. 97 లక్షల హెక్టేర్ల భౌగోళిక విస్తీర్ణం లో 38. 09% అనగా 62. 08 హెక్టేర్లు వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నది. ఇందులో 22. 63% అడవులు, (36. 88 లక్షల హెక్టేర్లు) , 8. 65% అనగా 14. 10 లక్షల హెక్టేర్లు భీడుగా ఉన్నాయి, 12. 47% అనగా 20. 32 లక్షల హెక్లేర్లు వ్యవసాయ ఇతర అవసరాలకు వాడుక లో ఉన్నాయి., 8. 27% అనగా 13. 47 హెక్టేర్లు వ్యవసాయానికి వీలు పడని విధంగా ఉన్నాయి, 7. 63% అనగా 12. 43 లక్షల హెక్టేర్లు ఇతర బీడు భూములుగా ఉన్నాయి, చాలా వరకు విస్తీర్ణం వ్యవసాయానికి అనుకూలంగా ఉన్నప్పటికీ అవి పచ్చిక భూములుగా ఉన్నాయి .

ఆంధ్ర ప్రదేశ్ లోని 60% జనాభా వ్యవసాయం మరియు వ్యవసాయ సంబంధిత వృత్తుల పై నే తమ మనుగడ సాగిస్తున్నారు ,.బియ్యం వీరి ముఖ్య తిను పదార్ధం , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి బియ్యం ఎగుమతి కూడా చేయడం జరుగుతోంది , అందుకే ఇట్టి ప్రాంతానికి "రైస్ బౌల్ అఫ్ ఇండియా " అని పిలుస్తారు . 2016-17 సంవత్సరం అంచనా ప్రకారం 41. 34 లక్షల హెక్టేర్లు కేవలం ఆహార ధాన్యం పండించుటకే వాడినట్లు తెలుస్తుంది . రాష్ట్రం లో మూడు వ్యవసాయ-ఆర్ధిక ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది , అవి చిత్తూర్ , గుంటూరు మరియు కృష్ణ జిల్లాలు . దేశం లోని మొత్తం మత్స్య ఉత్పత్తి లో 10% మరియు 70% రొయ్యల ఉత్పత్తి జరుగుతోంది . రాష్ట్రంలో ముఖ్య నదులు గోదావరి , కృష్ణ , పెన్నార్ , పాలార్ , వంశధార , నాగవల్లి ఉండగా, ఇందులో కృష్ణ మరియు గోదావరి ఉత్తర-మధ్య భాగాలలో ప్రవహిస్తాయి , మరియు  పెన్నార్ నది దక్షిణ భాగాలలో ప్రవహించి , ఇట్టి నదులు చివరికి బంగాళా ఖాతంలో కలిసిపోతాయి , రాష్ట్రంలో 13 వన్యప్రాణి అభయారణ్యాలు , 3 జాతీయ పార్కులు , ఇవి 8139. 89 చ కి మీ లో వ్యాపించి ఉన్నాయి , ఇది రాష్ట్ర అటవీ భాగం లో 22. 53% , మరియు రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం లో 4. 448% . PRED-పరిధిలో మొత్తం రోడ్ల సంఖ్య 32,558 వీటి పొడువు 78,282 కి మీ . ప్రస్తుత  APRRCP-లక్ష్యం రోడ్ల అనుసంధానం లేని గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల నిర్మాణం జరిపి అట్టి నివాస ప్రాంతాలకు మెరుగైన ఆరోగ్య , ఉద్యోగ , మరియు ఇతర ఆర్ధిక అవకాశాలను కల్పించడమే .

## 2. 2 చట్టపరమైన మరియు పాలసీ ఫ్రేమ్ వర్క్

భారత చట్టం 1986 ప్రకారం భారత ప్రభుత్వం మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కు సంబంధించి రాజ్యాంగ పరిరక్షణ మరియు వాతావరణ పరిరక్షణ ,ఇందులో అంచనా మరియు అభివృద్ధి కార్యాల (సవరణ ) , ఇవి వాతావరణ ప్రకటన చట్టం 2006, 2009, 2011 కు లోబడి ఉంటోంది , అంతేగాక వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 వన్యప్రాణి సంరక్షణ సవరణ చట్టం 1991 , తీర ప్రాంతం రేగులేషన్ (CRZ-) ప్రకటన 2011 , జాతీయ అటవీ పాలసీ 1988 , అటవీ పరిరక్షణ చట్టం 1980 , అడవుల్లో నివసించే గిరిజనుల కు సంబంధించి (వారి హక్కులను పరిరక్షించుటకు ) చట్టం 2006 , జీవ వైవిధ్య చట్టం 2000 ,

నీటి ప్రయోజన చట్టం 1974 (కాలుష్య నివారణ ), శబ్ద కాలుష్యం (నియంత్రణ ) చట్టం 2000, 2001 , వాయు కాలుష్యం నియంత్రణ చట్టం 1981, జాతీయ మోటార్ వాహన చట్టం 1988, జాతీయ మోటార్ నియమాలు 1989, పురాతన కట్టడాలు వాటి పరిరక్షణ చట్టం 2010, భూముల యాజమాన్య మరియు పన్ను హక్కులు , పునరావాస చట్టాలు 2013 మొదలైనవి . వీటికి తోడు జాతీయ మరియు ప్రాంతీయ నియమాలు , సామాజిక మరియు వాతావరణ పరిరక్షణకు AIBB-పాలసీ , దీని ఫలితంగా అన్య నివాస ప్రాంతాల ఆర్థిక మరియు రవాణా వ్యవస్థ అభివృద్ధి చెందుతోంది .

AIBB (2016) పాలసీ వల్ల వాతావరణ మరియు సామజిక పరిరక్షణ యొక్క ప్రమాణాలు మెరుగుపడతాయి .

ఇట్టి పాలసీల మరియు నియమాల వల్ల కొన్ని ప్రాంతాలలో ఆర్థిక మరియు సామాజికంగా దెబ్బతిన్న కుటుంబాలకు న్యాయం చేకూరుతోంది .

2. 3 **ప్రభావం అంచనా - ప్రాధమిక సర్వేలు** ;

ఇట్టి సామజిక మరియు ఆర్థిక సర్వేలో మొత్తం 7 జిల్లా లు , 25 మండలాలు , 28 గ్రామా పంచాయతీలలో 1712 కుటుంబాలు , 33 గ్రామాలలో జరిపించారు . ఇందులో కులం ఆధారంగా HH-ను పంచడం జరిగింది . కావున తెలిసిందేమిటంటే మొత్తం కుటుంబాలలో వెనక బడిన కులాలు 39% ఉన్నాయి ,STs-లు 13% -SCs-12% , ఇట్టి సర్వే లో ఇంకో విషయం తెలిసిందేమిటంటే పురుషులు 52% మరియు మహిళలు 48% ఉన్నారు . సగటు -HH-3. 20 నుండి 3. 86 మధ్యలో ఉండవచ్చు సర్వే చేయబడ్డ అన్ని జిల్లాల సగటు అంకెలు 3. 57 గా నమోదు అయినవి . లింగ నిష్పత్తి 907 గా ఉండగా , ఇది రాష్ట్ర సగటు లింగ నిష్పత్తి అయిన 996 కు తక్కువే , మరియు 2011 జనగణన ప్రకారం భారత దేశ లింగ నిష్పత్తి 943 గా నమోదు అయినది. ఇక వయస్సు ను నమోదు చేయు విషయం లో మొత్తం జనాభాలో 64% 19-60 సంవత్సరాల వయస్సు గలవారీగా , ఉన్నారు , సర్వే నిర్వహించబడ్డ కుటుంబాలలో పని చేసే స్థోమత గలిగి ఉన్నవారిలో వీరి దోహదం ప్రధానం .

ఇందులో 21% జనాభా పిల్లలు ,వీరు 14 సంవత్సరాల లోపు వారు , మరియు 7% జనాభా వృద్ధులు లేక పని చేయు స్తోమత లేనివారు .

సర్వే చేయబడ్డ కుటుంబాలలో 56% అక్షరాస్యులు , మరియు 5% చదువుకొని వారు . పురుష అక్షరాస్యత 60% ఉండగా మహిళల అక్షరాస్యత 51 %. సర్వే నిర్వహించబడ్డ కుటుంబాల HH-సభ్యుల జనాభాలో 44% నిరక్షరాస్యులు లేదా NSGA. అక్షరాస్యులలో కేవలం 28% ప్రాధమిక విద్య వరకు చదుకున్నవారు, మరియు 29% ఉన్నత విద్య చదివారు , ఇక కేవలము 7% గ్రాడ్యువేషన్ లేదా పై చదువులు పూర్తి చేసినారు .

ఇట్టి పనిచేయువారిలో 15 % రైతులుండగా , 20% వ్యవసాయ కార్మికుల్లా స్థిరపడినారు , మరియు 28% జనాభా ఎటువంటి చట్టపరమైన ఆర్థిక కార్యాలకు అర్హులు కానివారు .

మహిళలలో 45% గృహిణులు , 6% వ్యవసాయం లో దోహదం చేయువారైతే , 16% వ్యవసాయ కార్మికుల్లా ఉన్నారు .

HH సర్వే లో పరిగణలోకి తీసుకున్న వారిలో 93% జనాభా తమ సొంత ఇంట్లలో ఉంటున్నారు , మరియు 5% అద్దె ఇళ్లలో నివసిస్తున్నారు ,

-HH సర్వే లో ని 1712 ఇళ్లలో 10% కచ్చా ఇళ్లలో లేదా గుడిసెలలో నివసిస్తున్నారు , 19% ----ద్వారా అందించిన ఇళ్లలో ఉంటున్నారు , ఇందులో 17% పెంకుటిళ్లలో ఉన్నారు , మరియు 50 % --లేదా --ఇళ్లలో నివసిస్తున్నారు .

HH-లోని 12% నెలకు రూ. 2500 లోపు ఖర్చుపెడతారు , 35% కుటుంబాలు నెలకు రూ . 2500-5000/- లోపు ఖర్చుపెడతారు . 50% కుటుంబాలు నెలకు రూ 5000-7500/- ఖర్చుపెట్టగలవు . సర్వే చేయబడ్డ కుటుంబాలలో 69% నెలసరి ఆదాయం రూ. 5000-7500, /- ఇక 26% వారి నెలసరి ఆదాయం రూ .5000/- లోపే ఉన్నది .

30% కుటుంబాలు ఏదో విధంగా ఆర్థిక కార్యాలలో స్థిరపడి ఉన్నాయి . ఇట్టి కార్యాలలో ముఖ్యానంగా సరుకులను గ్రామాల నుండి మార్కెట్ లకు మరియు జిల్లా స్థాయి కి తరలించుట లాంటి . మొత్తం 511 కుటుంబాలలో 95 % అనగా 487 కుటుంబాలు , సమయానికి మార్కెట్ కు తరలించకపోతే పాడైపోయే సరుకులను సరఫరా చేయు పనిలో ఉన్నాయి . తరలించే సరుకులతో కేవలం 10 % సరుకులు మాత్రమే సమయానికి మార్కెట్ చేరుకుంటున్నాయి , మరియు 75% ఆలస్యంగా మార్కెట్ చేరుకుంటున్నాయి . ఇట్టి ఆలస్యం కు గల ముఖ్య కారణం అడగగా 61% సమాధానం సరైన రవాణా వ్యవస్థ లేకపోవడమనే చెప్పారు . మరియు 13% వారు మార్కెట్ నుండి సాయంత్రం వేళలో తిరిగి తమ గ్రామానికి చేరుకోవాటానికి సరైన రవాణా వ్యవస్థ లేక అని చెప్పారు .

41% కుటుంబాలలో మహిళలు ఇట్టి త్వరగా పాడైపోయే సరుకులను పక్క గ్రామాలకు /పట్టణాలకు తరలించే పనిలో ఉండగా , 11% మహిళలు తమ గమ్య స్థానానికి చేరుకుంటున్నారు , మరియు 51% చేరుకోలేక పోతున్నారు . 48% సరైన రవాణా వ్యవస్థ లేక అని సమాధానం చెప్పినారు . 35% సరైన సదుపాయాలు అందుబాటులో లేకపోవటం అని చెప్పారు .

## 2. 4 **ప్రాజెక్ట్ వల్ల కలుగు లాభాలు** ;

ప్రాధమిక అంచనా ప్రకారం ఇట్టి లాభాలు ప్రాజెక్ట్ నిర్మాణ దశలో గాని మరియు పూర్తైన తర్వాత గాని లబ్ధి కావచ్చు . అవి ;

ప్రజానీకానికి మరింత భద్రత .
ప్రకృతి వైపరీత్యాలకు , అనగా తుఫాన్లు , లేదా భారీ వర్షాలు వాటిని ఎదురుకొనే సామర్ధ్యం
మెరుగైన సదుపాయాలు మరియు రోడ్ల అనుసంధానం .
ఇతర సేవలను అందుకొనే అవకాశం

సమయం యొక్క సద్వినియోగం .
మెరుగైన ఆదాయ వనరులు .
మెరుగైన ఆరోగ్య మరియు వాతావరణ పరిస్థితులు
జీవన ప్రమాణం లో మరియు ఆత్మగౌరవం లో పెంపుదల .
సామజిక సంప్రదింపులకు సువర్ణావకాశాలు
మెరుగైన సామజిక పాల్గొనుట మరియు యాజమాన్య స్ఫూర్తి .
ఇట్టి ప్రాజెక్ట్ వల్ల కలుగు నష్టాలు ;

**వాతావరణం పై పడు ప్రభావం** ;

చెట్లను నరకడం వల్ల చెట్లు తగ్గిపోతాయి .
నేలకోత, భూక్షయం, లేదా భూ సారం తగ్గిపోవటం.
భూమి వాడుక పద్ధతుల్లో లో మార్పులు
తవ్వకాల మరియు క్వారీల వాళ్ళ ప్రాభవం
వాహన రాకపోకలవల్ల నేల కాలుష్యం
మృత్తికా నిక్షేపాలు చెరువులు మరియు నీటి వనరులపై ప్రభావం
నదులు మరియు ఇతర నీటి వనరులపై ప్రభావం
నీటి వ్యవస్థ మరియు డ్రైనేజ్ లో మార్పులు రావచ్చు .
వ్యర్థ పదార్థాలు వాళ్ళ ప్రభావం పడవచ్చు
ఇట్టి ప్రాజెక్టు నిర్మాణ కార్మికుల మరియు అక్కడి ప్రాంతీయ ప్రజల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం లేకపోలేదు .
ట్రాఫిక్ అవరోధం ఏర్పడవచ్చు .
నిర్మాణ ఉపకరముల నిల్వ వల్ల ఏర్పడే రవాణా అసౌకర్యం .
నిర్మాణ కార్యం వల్ల కలిగే వాయు కాలుష్యం .
నిర్మాణ సందర్భంలో కలిగే శబ్ద కాలుష్యం .
ప్రాజెక్ట్ ప్రక్రియ వల్ల కలిగే భూభాగం లో ఏర్పడే కొరత .
RoW-లోని రోడ్డు పక్కన ఉండే చిన్న విక్రయదారులు జీవనాధారం దెబ్బ తినవచ్చు .
సాధారణ ఆస్తి వనరులకు నష్టం వాటిల్లే ప్రమాదం .

**కార్మిక వ్యక్తుల ప్రవాహము ప్రభావం** ;

ఇట్టి ప్రాజెక్ట్ కు సంబంధించి కార్మిక మరియు కూలీల ప్రవాహం వల్ల నిర్మాణ కార్యాలు జరిగే ప్రాంతంలోని నివాసుల పై ప్రతికూల ప్రభావం పడవచ్చు . ఇట్టి కార్మిక వ్యక్తుల ప్రవాహం వల్ల ముందునుంచే నెలకొని ఉన్న సామజిక ఘర్షణ నిర్మాణ స్థలాలలో మరింత పెరగవచ్చు . ఇట్టి ప్రభావాలు ఈ విధంగా ఉంటాయి .
సామజిక సంఘర్షణ ; ఇది నిర్మాణ ప్రాంతంలోని నివాసుల మరియు నిర్మాణ కార్మికుల మధ్య సామజిక ఘర్షణకు దారి తీస్తుంది . దీనికి తోడు కులం , మతం , ప్రాంతీయత , సాంప్రదాయ ఒడిదిడుగులు లేదా ప్రాంతీయ వనరుల వల్ల కలిగే విభేదాలను రెచ్చగొడతాయి .

అనైతిక ప్రవర్తన మరియు నేరాలు జరుగవచ్చు ; నిర్మాణ కార్మికులు నిర్మాణ స్థలంలోని నివాసులతో అనైతికంగా ప్రవర్తించడం వల్ల పై పేర్కొన్న సామజిక విభేదాలు మరింత పెరగవచ్చు .

ప్రభుత్వం పై మరింత భారం పెరిగే అవకాశం ; సరైన మోతాదులో కూలీలను మరియు కార్మికులను సమకూర్చకపోతే నీళ్లు, విద్యుత్తు , వైద్య అవసరాలకు మొదలగు చేసిన ఖర్చుల ల వల్ల ప్రభుత్వం పై అధిక భారం కలుగవచ్చు .

అంటు వ్యాధుల వ్యాప్తి వల్ల ప్రాంతీయ ఆరోగ్య సేవలు దెబ్బ తింటాయి . ; ఇట్టి నిర్మాణ కార్మికులు నిర్మాణ ప్రదేశాల మధ్య ముఖ్యముగా (-STDs) రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువ . సహజంగా బయటి నుండి వచ్చిన కార్మికులు లేదా అక్కడి ప్రాంతీయ వ్యక్తులలో రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వాళ్ళు ఇట్టి రోగాలకు గురైతారు .

నిర్మాణ ప్రదేశాల్లో ధరలు పెరుగుతాయి , వసతి మరియు అద్దె లాంటివి ; బయటి నుండి వచ్చిన కార్మికులను వసతి కల్పించేందుకు చేయు ప్రయత్నంలో నిర్మాణ ప్రదేశాల్లో అత్యవసర వస్తువుల ధరలు గణనీయంగా పెరిగి ఇట్టి ప్రభావం అక్కడి ప్రాంతీయ నివాసులపై పడవచ్చు , దీని వల్ల నిర్మాణ ప్రదేశాల్లో రద్దీ పెరిగి ప్రాంతీయ జనాలకు ఇబ్బందిగా మారవచ్చు .

పెరిగిన రాకపోకలవల్ల పలు ప్రమాదాలు సంభవించవచ్చు .: కార్మికుల ను రవాణా చేయు కార్యము వల్ల రహదారులలో పలు ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదు , దాంతో పాటు రవాణా వ్యవస్థ పై అధిక భారం పడవచ్చు .

**2. 5 వాతావరణ మరియు సామజిక నిర్వహణ ఫ్రేమ్ వర్క్** ;

ఇట్టి ప్రాజెక్ట్ కు సంబంధించి సామజిక ప్రభావాలను అంచనా మరియు ప్రాజెక్ట్ కు సంబంధించి ప్రణాళిక రూపకల్పన ను ఆధారంగా ఇట్టి వాతావరణ (ఎన్విరాన్మెంటల్ ) & సోషల్ (సామజిక ) ఫ్రేమ్ వర్క్(-SMF-) నిర్వర్తిస్తారు .

అ ) ప్రాజెక్ట్ ప్రక్రియ కు స్క్రీనింగ్ ప్రణాళిక
ఆ ) పునరావాసం పాలసీ ఫ్రేమ్ వర్క్ ;
ఇ ) ఉపద్రవమునకు స్పందిచు వ్యవస్థ
ఈ ) వాతావరణ పరిరక్షణ ప్రణాళిక
ఉ ) నిఘా వ్యవస్థ
ఊ ) సామర్థ్యం పెంచు వ్యూహం .

| ESMPF-కార్యాలు ; | లక్ష్యాలు ; |
|---|---|
| **గుర్తింపు**<br>వాతావరణ మరియు సామజిక సమాచార తావు కాగితం | ప్రతిపాదించించబడ్డ సబ్ ప్రాజెక్ట్ కు సంబంధించి వాతావరణ మరియు సామజిక అంశాల యొక్క ప్రాధమిక సమాచారం సేకరించుట . |
| **స్క్రీనింగ్** | సబ్ ప్రాజెక్టులు సామర్ధ్యాన్ని నిర్ధారించుటకు ముందస్తు వాతావరణ |

| | |
|---|---|
| అనుసంధాన చిన్న పాటి ప్రాజెక్ట్ యొక్క వాతావరణ మరియు సామజిక వర్గీకరణ, ఇట్టి ప్రాజెక్ట్ B-కేటగిరిలో ఉన్నట్లు చూసుకోవాలి . | /సామజిక సమస్యలను గుర్తించి వాటి పై సంపూర్ణ అంచనా వేసుకోవాలి . |
| **తయారుచేయుట** ;<br>వాతావరణ , సామజిక అంచనా మరియు నిర్వహణ వ్యూహాలు . | వాతావరణ /సామజిక అంచనా నిర్వహించి నిర్వహణ వ్యూహాల ద్వారా సబ్ ప్రాజెక్ట్ DPR ను సఫలీకృతం చేయుట |
| **అంచనా**<br>వాతావరణ మరియు సామజిక అంచనా | వాస్తవికంగా ఉన్న వాతావరణ మరియు సామజిక సమస్యలను నిర్ధారించుకొని వాటి తీవ్రతను తగ్గించు విధానాలను అవలంభించుకొని వాటిని అమలు పరచడం . |
| **ధ్రువీకరణ** ;<br>అవసరమైన వాతావరణ మరియు సామజిక ధ్రువీకరణ . | తీవ్రత తగ్గించు విధానాల యొక్క ఖర్చును నిర్ధారించుకొని వాటిని పథకం రూపకల్పన తో జోడించి అమలు పరుచు వ్యూహాలను రూపొందించుకోవలెను . |
| **అమలు పరుచుట**<br>వాతావరణ మరియు సామజిక తీవ్రత ను తగ్గించు అంశాలు | నిర్మాణ దశ లోనుండే వాతావరణ మరియు సామజిక సమస్యల తీవ్రతను తగ్గించు విధానాలను సరి చూసుకోవలెను |
| **పర్యవేక్షణ , నిఘా మరియు విశ్లేషణ** ;<br>వాతావరణ పర్యవేక్షణ , నిఘా మరియు విశ్లేషణ .<br>వాతావరణ మరియు సామజిక అంశాలపై ---మరియు సామర్ద్యం పెంపొందించుకొనుట | O&-M దశలోనే వాతావరణ మరియు సామజిక అంశాలను ఐక్యంగా ఉన్నట్లు చూసుకోవలెను . |

**నిఘా మరియు విశ్లేషణ** ;

వాతావరణం మరియు సామాజిక అంశాలపై ప్రాజెట్ యొక్క ప్రభావాలను ESMPF-నిర్ధారించుటకు సంపూర్ణ పర్యవేక్షణ , నిఘా మరియు విశ్లేషణ అవసరం , ఇట్టి కార్యం నిర్వహించుటకు PMU-ద్వారా వివిధ రాష్ట్ర మరియు జిల్లా స్థాయి లో నిర్దిష్ట అమరిక కలదు . ఇందులో భాగంగా వాతావరణ నిర్వాహకులు మరియు సామజిక నిర్వహకులు ఇట్టి ప్రాజెక్ట్ సమయంలో నియమించబడుతారు . అంతేగాక PMU, PIUs-ను ESMPF-లోని నిబంధనలను ఎలా అమలు చేయాలో నిర్దేశిస్తారు . ఆచరణాత్మక స్థాయి లో అమలుచేయు సంస్థలకు ప్రాజెక్ట్ కు సంబంధించి వివిధ శాఖల వారీగా భూ సేకరణ ప్రణాళిక పద్ధతుల గురించి వారికి అనుభవం ఉంటుంది .ESMPF-లోని నిబంధనలను అమలు చేయు విషయం ఇట్టి సిబ్బంది కు కొత్త అంశం కావున ESMPF-భాగంగా సామర్ధ్యం పెంచుకొనుటకు వీరికి నిర్దిష్ట దిశలో శిక్షణ ఇవ్వడం జరుగుతోంది.

PMU-నిర్ధారించు విషయం , స్వతంత్ర వాతావరణ మరియు సామజిక లెక్కలు తనిఖీ చెయు కన్సల్టెంట్ లు ఇట్టి అంచనా ప్రక్రియ లో ESMPF-నిబంధనలకు లోబడి పని

చేస్తారు . అన్ని సబ్ ప్రాజెక్టుల భాగస్వాములు ఇట్టి ప్రభావవంతమైన -ESMPF- ద్వారా పురోగతి సాధిస్తారు.

**ఉపద్రవమును స్పందించే వ్యవస్థ** ;

దీనికోసం ప్రభుత్వం వివిధ పద్ధతులు అవలంభించినది , ఇట్టి విషయంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు జవాబుదారులే . ఇట్టి కార్యక్రమాలు ;

మీకోసం

**పీపుల్ ఫస్ట్ (డయల్ 1100 మరియు ఆప్ )**

ఇట్టి సౌకర్యం ప్రాజెక్ట్ వల్ల నష్టపోయినవారికి మరియు బాధితులకు సాయం చేకూరుతోంది , వీరే దీనికి అసలు లబ్దిదారులు . ఈ ప్రాజెక్ట్ ఒక గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కమిటీ (ఉపద్రవము స్పందించే వ్యవస్థ ) (GRC) ఏర్పాటు చేసి ప్రాజెక్ట్ బాధితుల ఫిర్యాదులను అందుకొనుటకు ప్రతిపాదించింది . ఇట్టి ప్రణాళిక మూలంగా తగాదాలను నివారించుటకు ఆస్కారం ఉంటోంది. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయబడుతోంది ,దీనికి EE-పర్యవేక్షిస్తారు . -GRC-కు సభ్యులు –EE, PRED, AE/AEE , వీరు సబ్ ప్రాజెక్ట్ కు మరియు సామజిక విభాగానికి /ప్రాంతీయ NGO-(అమలు కార్యక్రమంలో లేని వారు ) / ఇదే తరహా సమస్యలకు సంప్రదింపు వ్యక్తులు / వీరు గౌరవించదగ్గ మరియు సమస్యలను పరిష్కరించు నైపుణ్యం గలవారై ఉండాలి .

మధ్యవర్తిత్వ సంప్రదింపులు ;

ఇట్టి వ్యవస్థ తో ఈ సబ్ ప్రాజెక్ట్ తయారీ లో ప్రజల /మధ్యవర్తిత్వాలు అందించే సమాచారాన్ని వాడుకుంటారు. అన్ని ప్రాజెక్టులకు - DPRs/SA/EA/RAP/ARAP/EMP - తయారీ కొరకు PMU- కన్సల్టెంట్లకు నిర్దేశించాలి . ఇట్టి సంప్రదింపుల వల్ల కావలసిన భద్రత అంశాలు లను దస్తావేజుల రూపంలో ఉంచబడి , ప్రాజెక్ట్ కార్యాలు తుది దశకు చేరుకునే వరకు వీటిని ప్రాధాన్యత ఇవ్వవలెను. ఇట్టి భద్రత అంశాలను ప్రతి సబ్ ప్రాజెక్ట్ కు DPRs/SA/EA/RAP/ARAP/EMP లో వ్రాతపూర్వకంగా ఉంచబడతాయి .

**బహిర్గత పరచబడినవి** ;

రాష్ట్ర స్థాయిలో PMU-మరియు అమలు చేయు సంస్థలు సంపూర్ణ ESMPF- మరియు భద్రత సంబంధించు దస్తావేజులను మరియు ఉపద్రవ తగ్గించు ప్రణాళికలను బహిర్గతం చేయవలెను. ఇట్టి దస్తావేజులను స్థానిక భాష అయిన (తెలుగులో ) అనువాదించి వెబ్ సైట్ లో భద్రపరుచవలెను . పునరావాస పాలసీ ను కూడా అర్హత ఫ్రేమ్ వర్క్ తో పాటు బహిర్గతం చేయవలెను . ఇది ESMPF లోని భాగం అయినప్పటికీ ఇట్టి దస్తావేజులను ప్రత్యేకంగా గుర్తించి వాటిని PMU-వెబ్ సైట్ లో భద్రపరుచవలెను.

జిల్లా స్థాయి లో ESMPF,SA/EA/RAP/ARAP/EMP-యొక్క తుది నిర్ణయాలను బహిర్గతం చేయుటకు PMU- సిద్ధంగా ఉండాలి . ఇందులో పునరావాస ప్రణాళిక , మరియు అర్హత కు సంబంధించి అంశాలను అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాలలో, PMU కు మరియు

ప్రాంతీయ అమలు పరుచు కార్యాలయాలకు పంపించవలెను . ఇట్టి సారాంశం ను తెలుగులో అనువాదించి బహిర్గతం చేయవలెను.

**2. 6 సంస్థాగత మరియు అమలుపరుచు అమరిక;**

ఇట్టి కార్యాన్ని అమలు పరుచుటకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మూడు స్థాయి లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ మరియు అమలు వ్యవస్థ ఏర్పాటు చేసినది . దీనికొరకు రాష్ట్ర స్థాయిలో ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ను ఏర్పాటు చేసి దానికి ప్రతి క్షణం పర్యవేక్షించుటకు ప్రాజెక్ట్ డైరెక్టర్ ను నియమించి ,అతన్ని సహకరించుటకు కో ఆర్డినేటర్లను , మరియు సాంకేతిక నిపుణులను నియమించడం జరిగింది .

ఇందులో మూడో స్థాయి లో జిల్లా స్థాయి లోని PIUs ను వ్యక్తిగత ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లుగా నియమించి వారికి సహకరించుటకు నోడల్ అధికారులకు మరియు పని చేయు నిపుణులను నియమించడం జరిగింది. ఇట్టి పూర్తి నియమించు ప్రక్రియ కేవలం ప్రత్యేకంగా ప్రాజెక్ట్ కొరకే అదీ ప్రతి క్షణం చూసుకొనుటకు.